# కర్నూలు | నంద్యాల వార్త

11 మార్చి , 2025 మంగళవారం పేజీలు 4


## జిల్లాను సారారహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాను సారారహిత జిల్లాగా తీర్చదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా పిలుపునిచ్చారు. ఎపిలో సారా నిర్మూలనకు ప్రభుత్వం నవోదయం 2.0 పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించగా కలెక్టరు, జెసిలు పోస్టరు ఆవిష్కరించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరణకు ముందు సారా నిర్మూలనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నాటుసారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరు సమన్వయం చేసుకుని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని, ఈ ప్రాంతాల నుంచి అక్రమరవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటుసారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని, వీటన్నింటిని నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు తీసుకోవాలని సూచించారు. సారా తయారుచేసే వ్యక్తులు ఖచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారన్నారు. సారా తయారుచేసే వ్యక్తుల జీవనప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టరు తెలిపారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్ మాట్లాడుతూ.. నాటుసారా తయారుచేసే వ్యక్తులు, తరలించేవారు, విక్రయించే వారి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, అటవీ ఎక్సైజ్




అధికారులతో పాటుసర్పంచులు, మహిళాసంఘాల సభ్యులు, స్వచ్ఛంధసంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టరు విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ రవికుమార్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థులు నష్టపోయారు

**– గతంలో చోటుచేసుకున్న నష్టాన్ని కేంద్రం భర్తీ చేయాలి**

**– లోకసభలో నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరి**



**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి**

గత వైకాపా ప్రభుత్వ నిర ్లక్ష్యంతోనే ఎపిలో కేంద్రం అందించే పిఎంశ్రీపథకం నిధులు సకాలంలో అందక విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని, ఆ నష్టాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ భర్తీచేసి ఎపిలోని విద్యార్థులను ఆదుకోవాలని నంద్యాల ఎంపి, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డిశబరి కోరారు. సోమవారం ఢిల్లీలో లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపి మాట్లాడుతూ కేంద్రమంత్రిత్వశాఖ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర వాటాను స్వీకరించిన 30రోజులలోపు రాష్ట్రప్రభుత్వం ఎస్ఎన్ఏ ఖాతాకు బదిలీ చేయాలన్నారు. అయితే 2023-2024 ఆర్థికసంవత్సరంలో వైకాపా ప్రభుత్వం మొదటి విడత బదిలీని 135రోజుల ఆలస్యం చేసిందన్నారు. 142రోజుల తర్వాత రెండవ విడత కూడ బదిలీ కాలేదన్నారు. ఈ జాప్యాల కారణంగా పిఎంశ్రీ పథకం తీవ్రంగా ప్రభావితమై విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యాపరమైన సంస్కరణలు లేకుండపోయాని ఎంపి ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థికసంవత్సరంలో ఎపికి కేంద్రప్రభుత్వం రూ.212కోట్లు కేటాయించినప్పటికి కేవలం 50శాతం నిధులు విడుదలయ్యాయన్నారు. 2024-2025 ఆర్థికసంవత్సరంలో రూ.420కోట్లలో కేవలం 21శాతం మాత్రమే పంపిణీ చేయబడిందని లోకసభలో ఎంపి ప్రస్తావించారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత, నిధుల బదిలీలో జాప్యం, విద్యాసంస్కరణల పట్ల నిబద్ధత లేకపోవడం, ఎపిలో పిఎంశ్రీ పథకం పంపిణీ, వాటి అమలును నేరుగా అడ్డుకోవడం, రాష్ట్రప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలోని విద్యార్థులు ఇబ్బందిపడ్డారన్నరు. కేంద్రం స్పందించి చర్యలు తీసుకునిఇ నష్టాన్ని భరించి ఆగిపోయిన నిధులు విడుదల చేసి రాష్ట్ర విద్యార్థులను ఆదుకోవాలని కేంద్ర ఆర్థికశాఖా మంత్రిని ఎంపి బైరెడ్డిశబరి లోకసభలో కోరారు.

# నవ్వుల పాలవుతున్న.. నాలుగో సింహం..!

- కర్నూలు జిల్లాలో పోలీసులపై దాడులు..

పోలీసుల అతి ప్రవర్తనే కారణమా..?

- ప్రజల్లో చులకన అవుతున్న పోలీసు వ్యవస్థ



ప్రజా.. రక్షకులైన పోలీసుల ప్రతిష్ట ప్రజల్లో మసక బారుతుంది. కొన్ని చోట్ల ఎదురు దాడులు చేసి పోలీసులను గాయపరుస్తున్నారు. అందుకు కారణం పోలీసుల దురుసు ప్రవర్తన కారణమా... లేక పోలీసుల పట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత కారణమా... ఏది ఏమైనా ఈ మధ్యకాలంలో కర్నూలు జిల్లాలో వరుస సంఘటనలు పోలీసు వ్యవస్థ పరువు తీస్తున్నాయ్.. అందులో ఒకచోట పోలీసులు పోలీసులే కొట్టుకున్నారు. ఇది మరింత అప్రతిష్ట పాలు చేసింది. ఇలాంటి పరిస్థితులతో పోలీసులపై నమ్మకం ఉంటుందా...? అసలు పోలీసులను కొట్టడంలో పోలీసుల తప్పే లేదా..?

**కర్నూలు, మార్చి 10, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లాలో ఈ మధ్యకాలంలో నాలుగు చోట్ల పోలీసులపై దాడు లు జరిగాయి. అందులో ఒకచోట పోలీసులు పోలీసులే కొట్టుకున్నారని తెలుస్తోంది. ఇది జిల్లా పోలీస్ శాఖకు మాయని మచ్చగా నిలిచిపోయింది. కొంతకాలంగా పోలీసు వ్యవస్థలో పోలీస్ బాస్ ల పనితీరుతో కొందరు పోలీసులలో అత్యుత్సాహం వచ్చిందనే చర్చ జరుగుతుంది. అదే అత్యుత్సాహంతో పోలీసులు దూసుకుపోతూ దెబ్బలు తింటున్నారా అనే ప్రశ్న వినిపిస్తోంది. పోలీసుల పైన జరిగిన దాడులలో పోలీసుల తప్పే లేదా... పోలీసులంటే సదరు దాడి చేసిన వారికి చులకన భావమా.... ఇందులో ఏది వాస్తవం .... అనే విషయంపై పోలీస్ బాస్ కచ్చితంగా విచారణ చేసి... తన.. మన.. అనే పక్షపాత ధోరణి లేకుండా చర్యలు తీసుకుంటే జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్ట నిలబడుతుంది అనే వాదన ఉంది. తాజాగా పోలీసులపై జరిగిన దాడుల **వివరాల్లోకెళ్తే ..** కర్నూలు నగర శివారులోని పెద్దపాడు ప్రాంతంలో పోలీసులు పోలీసులే గొడవపడ్డారు. అందులో అసలు విషయం బయటకు రాకుండా ఒక పోలీసు కుటుంబంపైనే కేసు నమోదు చేశారు. సదరు పోలీస్ తనపై జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్ర డిజిపి సహా, గవర్నర్, ముఖ్యమంత్రి, చీఫ్ జస్టిస్ లకు ఫిర్యాదులు చేశారు. ఇందులో ఎవరిది తప్పు అని అనే విషయం పక్కన పెడితే... అక్కడ వారి ప్రవర్తన సిగ్గుచేటు అనిపిస్తోంది. ఒకరు తప్పు చేస్తే దాన్ని చట్టపరంగా అదుపు చేయాల్సింది పోయి... చట్టానికి మేమే ప్రతినిధులం అనే స్థాయిలో గొడవను పెద్దగా చేయడం ఎంతవరకు సమంజసమనే చర్చ జరుగుతుంది. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే దెబ్బలు తిని కేసు లో నిందితుడుగా ఉన్న పోలీస్ చేసిన చిన్న తప్పుకు ప్రత్యర్థి వర్గం పోలీసులు అతిగా చేసి అతని కుటుంబాన్ని సమాజంలో దోషిగా నిలబెట్టారని సానుభూతి వ్యాఖ్యలు పోలీస్ శాఖలోని వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఆ వ్యవహారంలో కర్నూలు జిల్లా పోలీసుల దుదుసుతనం రాష్ట్రస్థాయిలో చర్చకు వచ్చింది. ఇందులో తప్పు చేశాడు అంటున్న పోలీసులతో పాటు పోలీసు సదరు పోలీసు కుటుంబ సభ్యులను కూడా కొట్టారు అనేది మరో వివాదం... ఆదోని ప్రాంతంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కొందరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. సమాచార హక్కు చట్టం పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అభియోగం. సదరు వ్యక్తులను అరెస్టు చేసేందుకు వెళ్లగా నిందితులు పోలీసులపై దాడి చేశారని తెలిపారు. అసలు దాడి చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది. వారు సినిమా స్థాయిలో కరుడుగట్టిన నేరస్తులా... లేక మాఫియా సంబంధించిన వ్యక్తుల... ఏది కానప్పుడు దాడి చేయాల్సి న పరిస్థితి అక్కడ ఎందుకు వచ్చింది . చట్ట ప్రకారము అరెస్టు వారిని అరెస్టు చేస్తున్నామని చెబితే దాడి జరుగుతుందా... మరి అక్కడికి వెళ్ళిన పోలీసులు ఏం చేశారు... దాడి చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది?

కర్నూలు నగరంలో ఎస్పి లో పనిచేసే ఏఎస్ఐ పై దాడి చేశారు.


• వివరాలు 2లో




## రాత్రి వేళల్లో.. ఉపాధి పనులా..!



**కోవెలకుంట్ల, మార్చి 10,ప్రభాతవార్త**

సహజంగా కూలీల పనులంటే ఉదయం మధ్యాహ్నం చివరకు సాయంత్రం ఐదు గంటల వరకు చేయడం కష్టం . కానీ ఇక్కడ జాతీయ ఉపాధి పనులు ఏకంగా రాత్రి 7:30 నిమిషముల వరకు చేస్తున్న పయనం కోయిలకుంట్ల పట్టణంలో జరుగుతోంది పూర్తి వివరాల్లోకి వెళితే.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పనులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చేస్తారు కానీ కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య రాత్రి ఉపాధి పనులు జరిపించడం ఒక వింతగా కనిపిస్తుంది. అందులో భాగంగా సోమవారం కూలీలను సాయంత్రం 4 గంటలకు పట్టణ శివారులోని సాయిబాబా గుడి సమీపంలోకి రమ్మని చెప్పారు. చేసేదిలేక ఆ సమయానికి అక్కడికి కూలీలు చేరుకున్నారు. అయితే 4గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు కూలీలు వేచి ఉన్నప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి కావడంతో విష సర్పాలు సంచరిస్తున్నాయని భయంతో కూలీలు ఆందోళన చెందారు. ప్రధానంగా మహిళలు ఇంట్లో వంట చేసే సమయము కావడంతో ఇదేమి విడ్డూరమని ముక్కున వేలేసుకుంటున్నారు. సరే ఉపాధి పనులు పగలు కాకుండా రాత్రి సమయంలో ఎందుకు చేయిస్తున్నారని కూలీలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు

## బసవేశ్వరా.. మమ్ము లాలించరా..

**- జంపాపురంలో వైభవంగా బసవేశ్వర రథోత్సవం..**

**- అలరించిన బసవరాజుల వేషాదారుల సందడి..**



**జంపాపురం(కోసిగి), మార్చి 10, ప్రభాతవార్త**



బసవేశ్వరా మమ్ము లాలించరా అంటూ భక్త జనం హారతిల మధ్య జంపాపురం బసవేశ్వర స్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా జరిగింది. మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామికి అర్చకులు ఈశ్వరయ్య స్వామి, సిద్ద రామయ్య స్వామి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు రుద్రాభిషేకం, 6గంటల నుండి 6.30గంటల వరకు మహా మంగళ హారతి, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు స్వామి వారి రథోత్సవం నిర్వహించారు.. ముందుగా సంప్రదాయ బద్ధంగా రాంపురం గ్రామం నుండి తెచ్చిన తమలాపాకులతో బసవేశ్వరుడికి ఆకుపూజ చేసి నైవేద్యం అర్పించిన అనంతరం భక్తులు స్వామి వారిని రథంలో ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో ముందుకు లాగారు.. ఈ సందర్భంగా దేవుని పూనకంతో గుడి అర్చకులు స్వామిజీ ప్రవచనాలు పలికారు..అనంతరం మహిళలు కలశాలు, కాగడాలతో హారతులు ఇవ్వగా, స్వామి వారికి జేజేలు పలుకుతుండగా బసవేశ్వర స్వామి విగ్రహాన్ని రథంలో పెట్టి పూజలు చేసిన తరువాత భక్తి శ్రద్దలతో ప్రజలు రథాన్ని లాగి యధాస్థానంలో ఉంచారు. రథం ముందు భక్తులు చేసిన నందికోల సేవ అలరించింది.. అనంతరం ఆనవాయితి ప్రకారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పెద్దలు, గ్రామ మేటీల ఆధ్వర్యంలో మేళా తాళాలతో ప్రత్యేకంగా గుడిలోకి తీసుకెళ్లారు..ముఖ్యంగా బసవేశ్వరుడికి ప్రతి రూపమైనబసవరాజుల వేషాధారణ పలువురిని అలరించింది.. బసవేశ్వరుడు మాదిరి రంకెలు వేస్తూ విన్యాసాలు చేసారు.. ఈ రథోత్సవానికి వైకాపా రాష్ట్ర నాయకులు ప్రదీప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి, కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఎంపిపి లవకుశ ఈరన్న, మండల నాయకులు నాడిగేని నరసింహులు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, నాగరాజు, గ్రామ నాయకులు సర్పంచ్ అరోన్, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐలు చంద్రమోహన్, నిరంజన్‌రెడ్డిలు పోలీసు బందోబస్తును నిర్వహించారు..





## ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులా మజాకా !

**: కొండంత బెల్ట్‌షాపులు – పట్టింది గోరంత**

**జూపాడుబంగ్లా, మార్చి 10 , ప్రభాతవార్త**

బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా నన్న సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు ఎక్సైజ్ అధికారులు తూట్లు పొడుస్తూ యధేచ్ఛగా బెల్ట్ షాపుల నియంత్రణను అమ్యామ్యాల మత్తులో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఎకైజ్ అధికారులు వైఫల్యం అడుగడుగునా కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేం ద్రమైన జూపాడు బంగ్లాలో రెండు మద్యం దుకాణాల ఏర్పాటుకు అధికారులు అనుమతినిచ్చారు. గ్రామాల్లో ప్రతి కాలనీలో మద్యం షాపుకు అనుబంధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడం పరిపాటిగా మారింది. అంతే కాకుండా మద్యం దుకాణాల దగ్గరే పర్మిట్ లేకున్నా మందు తాగేవారు అధికమయ్యారు. ఇదే సమయంలో ఆదాయం అధికంగా ఉండడంతో పలువురు పోటీపడి బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం జూపాడుబంగ్లా మండలంలోని బెల్ట్‌షాపులపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా మండలంలో 60కి పైగా బెల్ట్‌షాపులు వుంటే కేవలం చాబోలు గ్రామంలో 12 క్వాటర్ బాటిల్, పారుమంచాల గ్రామంలో 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు చెప్పడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూపాడుబంగ్లాలోని ఓ మద్యం దుకాణాన్ని



ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు తనిఖీ చేస్తున్నారన్న సమాచారం విలేకర్లకు అందడంతో ఒకేసారి అందరు అక్కడి చేరుకోవడంతో అధికారులకు ముచ్చెమటలు పట్టిన్నట్లైంది. దీంతో మద్యం దుకాణం తనిఖీ హడావుడిగా ముగించుకున్నారు. అదికారులు మద్యం దుకాణం తనిఖీ చేసి వెల్లుతూ షాపు వద్ద మద్యం తాగిస్తే చర్యలు తీసుకుంటామని సూచన ప్రాయంగా హెచ్చరించి వెళ్లడంతో బెల్ట్‌షాపులపై వారి దాడులు ఏ మాత్రంగా ఉందో అన్నది వేయిడాలర్ల ప్రశ్నగా మిగిలింది. మద్యం బెల్టు షాపులను తనికీలు నిర్వహిస్తూ ఒక్క కేసు మాత్రమే నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్‌షాపు నిర్వాహకులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని, వారి నుంచి మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. కానీ అంతటితో ఆగకుండ సెటిల్ చేసుకుంటారా లేక కేసు కట్టమంటారా అంటూ భయపెట్టడంతో విధిలేక బెల్ట్ షాపు నిర్వాహకులు కొంత డబ్బు ముట్టజెప్పి బయటపడుతున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి. బెల్టుషాపులు యదజ్ఛేగా నడుస్తున్నా మొక్కుబడి కేసులతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు సరిపెడుతున్నారన్న విమర్శలున్నాయి. ఇకనైన బెల్ట్‌ఫాపుల నియంత్రణను పటిష్టంగా అమలు జరిగేలా అధికారులను ఆదేశించేలా జిల్లా అధికారులు తగిన చర్యలు చేట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉన్నత విద్య అందని.. ద్రాక్షేనా..!

- పదో తరగతితోనే ఆగిపోతున్న చదువులు
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్న మండల ప్రజలు

విద్యాభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎందరో మహానుభావులు, మహానీయులు పేర్కొంటున్నారు. అంతేకాదు విద్యాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. అయినా ప్రయోజనం ఏముంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల చదువులు పదో తరగతితోనే ఆగిపోతున్నాయి. మండలకేంద్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేక గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత చదువులు అందని ద్రాక్షలా మారింది. వివరాల్లోకి వెళితే.....




**హాలహర్వి, మార్చి10, ప్రభాతవార్త;**

హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలో 40 పాఠశాలలు ఉన్నాయి. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 09, ప్రైమరీ పాఠశాలలు 24, యూపీ పాఠశాలలు 02, ప్రయివేట్ పాఠశాలలు 05 ఉన్నాయి. మండలంలోని 40 పాఠశాలల్లో 6 వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. అందులో తొమ్మిది జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో 480 మంది విద్యారు ్థఉ పదో తరగతి చదువతున్నారు. హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేవు. పదో తరగతి చదువు పూర్తి అయిన తర్వాత ఉన్నత చదుము కోసం ఆదోని, ఆలూరు, బళ్లారి, కర్నూలు తదితర పట్టణాలకు వెళ్లాల్సిందే. ఆర్థిక స్థోమత ఉన్న తల్లిదండ్రులు పదో తరగతి చదువు పూర్తి అయిన తర్వాత ఆదోని, కర్నూలు, విజయవాడ పట్టణాల్లో చదివిస్తున్నారు. మరి ఆర్థిక స్థోమత లేని విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు ఖర్చు చేసి ప్రయివేట్ కళాశాలల్లో చదివించలేక పదో తరగతి పూర్తి అయిన తర్వాత తమ పిల్లలను చదువు ఆపేస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వం హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయకపోవడమే. డబ్బులు ఖర్చు చేసి ప్రయివేట్ కళాశాలల్లో ఉన్నత చదువులు చదివించలేక పదో తరగతిలోనే విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయి. గత యేడాది హాలహర్విలో ప్రభుత్వం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసింది. ఇందులో దాదాపు 50 మంది విద్యార్థు చేరారు. అయితే ప్రభుత్వం ఆ కళాశాలకు అధ్యాపకులను నియమించలేదు. దీంతో ఆ విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకుని ఆలూరు, ఆదోని, కర్నూలు పట్టణాల్లోని కళాశాలల్లో చేరారు. కళాశాలల్లో ఉపాధ్యాయులను నియమించక పోవడంతో హాలహర్విలో ఇంటర్ కళాశాల మూతబడింది. ఇప్పటికైనా జిల్లాధికారులు స్పందించి హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**– భరత్, 10వ తరగతి విద్యార్థి, హాలహర్వి**



హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేక పోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. పదో తరగతి పూర్తి అయిన తర్వాత ఇంటర్, డిగ్రీ చదువుల కోసం పట్టణాలకు వెళ్లాల్సిందే. మాలాగ ఆర్థికస్థోమత లేని విద్యార్థుల పరిస్థితి ఏమిటి. పదో తరగతితోనే చదువు ఆగిపోవాల్సిందే..

### పేద విద్యార్థులకు భారం

**– శ్రీనివాసులు, అర్థగేరి గ్రామం**



పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారంగా మారుతోంది. హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో కర్నూలు, ఆదోని, బళ్లారి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. చాలామంది పిల్లల తల్లిదండ్రులు వ్యయ ప్రయాసాలు భరించలేక పిల్లలను పదో తరగతితోనే చదువు మాన్పించేస్తున్నారు.

### బాలికలకు తీవ్ర నష్టం

**– గౌరి, పదో తరగతి విద్యార్థిని,**



హాలహర్వి హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో బాలికలకు తీవ్ర నష్టం కలుగుతోంది. అసలే బాలికల చదువుకు పెద్ద ప్రోత్సాహం చూపని సమాజంలో ఉన్నత విద్య కోసం బాలికలను ఇతర పట్టణాలకు, నగరాలకు పంపడానికి బాలికలు తల్లిదండ్రులు అయిష్టత చూపుతున్నారు.

### ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి..

**– హుసేని, హెచ్ఎం, హాలహర్వి**



హాలహర్విలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు లేని మాట వాస్తవమే. గతేడాది హాలహర్విలో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. అయితే కళాశాలకు ఉపాధ్యాయులను నియమించలేదు. దీంతో విద్యార్థులు ఎవరూ కళాశాలల్లో చేరలేదు. మరోసారి ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇంటర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తాం.

## నిలిచిపోయిన ఉపాధి పనులు..!

**- వేతనాలు ఇస్తేనే పనులకు వెళ్తాం..**



**పెద్దకడుబూరు, మార్చి 10, ప్రభాతవార్త**

మండల పరిధిలో మేకడోన, చిన్నతుంబళం, హెచ్ మురవణి, కంబలదిన్నె, జాలవాడి, ముచ్చు గిరి తదితర గ్రామాల్లో ఉపాధి పనులు గత రెండు,మూడు వారాల నుండి నిలిచిపోయాయి. ఉపాధి పనులకు వెళ్లే దినసరి కూలీలకు 5వారాల నుండి 8వారాల దాక వేతనాలు ఇవ్వకుంటే తాము పనులకు ఎలా వెళ్లాలని అందుకోసమే ఉపాధి పనులకు వెళ్లడం లేదని పలు గ్రామాల ఉపాధి కూలీలు విలేకర్ల ముందు వాపోయారు. అధికారులు మాత్రం ఉపాధి పనులకు రావాలని తమపై ఒత్తిడి తెస్తున్నారని తీరా పనులకు వస్తే చేసిన పనులకు వారాల తరబడి డబ్బులు ఇవ్వకపోతే తమ కుటుంబాలు ఎలా పోషించుకోవాలని కూలీలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి వారం వేతనాలు ఇస్తామని చెప్పే అధికారులు 8వారాల దాకా వేతనాలు రాకపోతే అసలు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. వారం వారం వేతనాలు ఇచ్చి ఉపాధి కూలీలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఉపాధి లేక దూర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఉన్న కొద్దిమంది కూలీలకు కూడా అరకొర పనులు కల్పించి వాటికి కూడా వేతనాలు ఇవ్వకపోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో అటు ఉపాధి లేక ఇటు చేతిలో పని లేక చాలా గ్రామాల్లో ప్రజలు ఇళ్ల దగ్గరే ఉంటున్నారు. అసలే వేసవికాలం ఎండలు విపరీతంగా ఉన్నాయని అధికారులు కనీసం చేసిన పనులకు కూడా కూలీలు ఇవ్వకుంటే తాము ఎలా బ్రతకాలని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూలీల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తమకు జిల్లా స్థాయి అధికారులు తక్షణమే వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.

**కొనసాగుతున్న సోషల్ ఆడిట్ :** మండలంలో 2024-25కు సంబంధించి చేసిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం(సోషల్ ఆడిట్) మండలంలో పలు గ్రామాల్లో గత వారం రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. పనులను పరిశీలించిన అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి అక్కడ గ్రామ ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. మరో నాలుగైదు రోజుల్లో సోషల్ ఆడిట్ పూర్తవుతుందని ఈ నెల 18న మండల కేంద్రంలో ఉపాధి పనులపై బహిరంగ విచారణ సభ ఏర్పాటు చేసి ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలు సంబంధిత అధికారులు వెల్లడిస్తారు.

# దాడులు చేసే సంస్కృతి నీది కాదా.. కాటసాని



కొలిమిగుండ్ల, మార్చి 10, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని అబ్దులాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వేనం.144/1ఏ 9.72 ఎకరాల భూ విస్తీర్ణం కలుదు. సదరు భూమి కోసం చింతలాయపల్లె గ్రామ నివాసులైన దూదేకుల హిమాం డి, అమినా బీ, డి జైనాబి మరియు అంకిరెడ్డిపల్లె గ్రామ నివాసి అయిన బత్తుల వరలక్ష్మిదేవి కుటుంబాల మధ్య చాలకాలంగా భూ వివాదం నడుస్తు వసు_ంది. సదరు భూమిలో రెవిన్యూపరమైన హక్కు పత్రం లేనప్పటికి గత వైసీపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని కాటసాని రామిరెడ్డి అండదండలతో డి హిమాంబి, డి అమీనా, జైనాబి కుటుంబీకులు దౌర్జన్యంగా బత్తుల వరలక్ష్మీదేవికి సబంధించిన మూడు ఎకరాల భూమిని 2008న అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పొంది పూర్తి హక్కు అనుభవం కలిగి ఉన్నను సాగుచేసుకోనివ్వలేదని అన్నె జయరామిరెడ్డి, అంబటి వివేకానందరెడ్డిలు అన్నారు. రెవిన్యూ పరమైన హక్కు పత్రంలో ఉన్నను చింతలాయపల్లె గ్రామం వారు కాటసాని రామిరెడ్డి అండదండలతో అక్రమంగా భూమిలో చొరబడి పంట సాగుచేస్తున్నారు. అన్యాక్రాంతమైన భూమిని కాపాడుకోవడానికి బత్తుల వరలక్ష్మిదేవి కోర్టును ఆశ్రయించగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఏవరికి కేటాయించి భూమి వారు సాగుచేసుకోవాలని కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కొలిమిగుండ్ల మండల తహశీల్దార్ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరక బత్తుల వరలక్ష్మిదేవి కుటుంబీకులు వారి పొలంలో వ్యవసాయ పనుల నిమిత్తం భూమిని చదునుచేయడానికి దిగారు. బత్తుల వరలక్ష్మిదేవి పొలంలో చీనిచెట్లు నాటలేదు. వైసీపీ వారికి భయపడి ఇంతకుముందు పంటలు కూడ వేయలేక ఊరుకున్నారు. అయినను వైసీపీ వారు దూకుడుగా వ్యవహారించి సేద్యం పనులు చేసుకోవడానికి వెళ్లిన వరలక్ష్మివారిని పొలంలోకి రాకుండా అడ్డుకొని చితకబాదారు. ఇంతచేసి అక్రమంగా వీళ్లే వారి చీనిచెట్లను పీకడానికి జేసిబి తెచ్చారని కాటసాని అవాస్తవ అరోపణలు చేయడమే కాకుండా జనంలో ఉన్న మా నాయకుడైన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రమేయం ఉందని అసత్య అరోపణలు చేస్తున్నారు. మా నాయకుడిపై అనవసర నిందారోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తగిన గౌరవంతో నడుచుకోవాలని సూచించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి హోదాకు తగ్గట్టు ప్రవర్తించకుండా మామంత్రిని విమర్శించడం తగదన్నారు. గతంలో కూడ తుమ్మలపెంట , చింతాలయపల్లెలో జరిగిన సంఘటనల్లో తప్పుడు అరోపనలు చేస్తు ఉనికిని కాపాడుకోవాలనుకుంటున్న కాటసాని రామిరెడ్డి కాస _ నోరు అదుపులోపెట్టుకొని మాట్లాడితే సంఘంలో తగిన గౌరవం ఉంటుందని హెచ్చరించారు. దాడులుచేసే సంస్కృతి మీదే కాటసాని అని మాది కాదని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అంబటి జయలక్ష్మిరెడ్డి, అన్నె జయరామిరెడ్డి, అంబటి వివేకానందరెడ్డి, ఉశేన్‌రెడ్డి, ఎంవి శివరామిరెడ్డి, వెంకటకొండారెడ్డి, నంద్యాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజల నీటిదాహం తీర్చడం ఎంతో ఆనందాన్నిస్తుంది..!

**– మాజీ కౌన్సిలర్ స్వర్గీయ శేఖన్న తనయులు చంద్రమోహన్**



**ఆదోని అర్బన్,మార్చి 10,ప్రభాతవార్త :** వేసవికాలం రావడంతో తీవ్రమైన ఎండలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వారి వారి పనులపై బయటకు వచ్చిన వారికి ఎండలు తీవ్రంగా ఉండడంతో తాగడానికి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడడం చూసి మాజీ కౌన్సిలర్ స్వర్గీయ శేఖన్న తనయులు చంద్రమోహన్,బసవరాజు,గురుస్వామిల ఆద్వర్యంలో పట్టణంలో రిలయన్స్ ట్రెండ్స్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం ఏర్పాటు చేయడంలో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా స్థానికులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో మాజీ కౌన్సిలర్ శేఖన్న తనయులు వారి నాన్న జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. చలివేంద్రం చాలామంది ప్రారంభిస్తారని వాటిని మెయింటెన్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తారని అలాకాకుండ వీరు ఎప్పుడు చలివేంద్రం ఏర్పాటు చేసినా వేసవికాలం ముగిసేంతవరకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ కూల్ వాటర్ క్యాన్స్ ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. అనంతరం శేఖన్న తనయులు మాట్లాడుతూ తమ నాన్న జ్ఞాపకార్థం ప్రతి ఏటా వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనికి మేము ఎంతో ఆనందిస్తున్నామన్నారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండ వారి దాహార్తిని తీర్చుకోవాలని కోరారు. చలివేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన భువనేశ్వరి జ్యూవెలరీ యజమాని రఘు,మధు ఆసుపత్రి మేనేజర్ శ్రావణ్‌కుమార్,క్లియర్ వాటర్ డిస్టిబ్యూటర్ కీర్తి కిరణ్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రవీణ్,సంపత్,దివ్య,వర్షిత,జశ్వంత్ తదితరలు పాల్గొన్నారు.

# మైపర్‌లో పూల్ క్యాంపస్ డ్రైవ్

**కరూ ్నలు విద్య, మార్చి 10, ప్రభాతవార్త:** నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఈనెల 13న గురువారం ఉదయం 9 గంటలకు మైపర్ క్యాంపస్ నందు డివిఎస్ ల్యాబ్ వారిచే పూల్ క్యాంపస్ డ్రైవ్ జరుగును. ఇందులో వివిధ రకాల ఉద్యోగాల కోసం క్యాంపస్ డ్రైవ్ జరుగును. ఈక్యాంపస్ డ్రైవ్‌కు బిఫార్మసీ, ఎం ఫార్మసీ, బిటెక్ మెకానికల్ మరియు కెమికల్ డిపార్టుమెంట్ బిఎస్సీ, ఎమ్మెస్సీ,(కెమి స్ట్రీ మైక్రో బయాలజీ) వారు పాల్గనడానికి అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగార్థులు కావాలని కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ ఒక ప్రకటలో తెలిపారు. ఈడ్రైవింగ్ నందు పాల్గొను వారు రెండు బయోడెటా ఫార్మ్ తీసుకురావాల్సిందిగా కోరారు.

# ఎస్.ఎఫ్.ఐ.ప్రజ్ఞ వికాస పరీక్షలో ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు

**నందికొట్కూరు,మార్చి 10,ప్రభాతవార్త:** పట్టణంలోని విజయవాణి హైస్కూల్ నందు ఎస్ఎఫ్ఐ.ఆధ్వర్యంలో సోమవారం ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో ప్రతిభ కనపరిచిన వారికి మొదటి బహుమతి జయంత్,రెండవ బహుమతి అఫ్సీనా, మూడవ బహుమతి కీర్తన అను విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ శేఖర్‌రెడ్డి బహుతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన సెక్రటరీ హరివర్ధన్ మాట్లాడుతు ప్రతి ఏడాది 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచాలని ప్రోత్సాహిస్తు ప్రజ్ఞ వికాస పెడుతున్నామని, అలాగే విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ఎసస్ఎఫ్ఐ నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సునీల్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్ను కోల్పోయిన బాధితుడిని పరామర్శించిన ఎన్ఎండి.ఫిరోజ్

**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి**



క్రికెట్ సంబరాల్లో ఆకతాయిలు బాణసంచాకాల్పడంతో నంద్యాల వాసి మాబ్బాష ఎడమ కన్ను కోల్పోవడంతో బాధితుడిని స్థానిక సంజీవనగర్ గేటు దగ్గర ఉన్న బాలాజి మల్టీస్పెషాలిటి ఆసుపత్రికి చేరుకుని నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ చాంపియన్స్ ట్రోఫిలో భారతజట్టు విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం నంద్యాలలో యువకులు సంబరాలు జరుపుకొన్నారన్నారు. కొందరు మద్యంసేవించి విచ్చలవిడిగా బాణసంచా కాల్చడం ఇబ్బందులకు దారితీసిందన్నారు. నంద్యాల పట్టణంలోని జగజ్జననీనగర్‌కు చెందిన పండ్లు అమ్ముకుని జీవనం సాగించే చిరువ్యాపారి మాబాష ఇంటికి వెళ్తూ శ్రీనివాస ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిలిచిన సమయంలో కొందరు ఆకతాయిలు కాల్చిన బాణసంచా నేరుగా కంటిపై పడింది. దీంతో ఎడమకన్నుకు తీవ్రగాయం కాగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎన్ఎండి.ఫిరోజ్ ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందించి ఎడమకన్నును పూర్తిగా తొలగించారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరి కన్ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. బాధితకుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ఫిరోజ్ తెలియజేశారు.

# అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహారోత్పత్తులు

**– ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య గుర్తింపు కార్డు –ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, మార్చి 10, ప్రభాతవార్త:** వెలుగోడు మండల స్థానిక ఎంపీడిఓ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను ఏవో పవన్ కుమార్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలకు రైతు గుర్తింపుకార్డు తప్పనిసరి కావున వ్యవసాయ భూములు కలిగిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండలలోని వెలుగోడు, వేల్పనూరు గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగుచేసిన కూరగాయలు, ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యను తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారీ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఎం మల్లిఖార్జున, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్, శ్రీనివాసులు, కృష్ణస్వామి, శివమ్మ, రామయ్య, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్ట్ శ్రీనుకు అపూర్వ గౌరవం..

**: గోల్డ్ మెడల్‌తో పాటు గౌరవ డాక్టరేట్‌తో ఘన సత్కారం**

**నందికొట్కూరుటౌన్, మార్చి 10, ప్రభాతవార్త :**

నందికొట్కూరు పట్టణానికి చెందిన అర్టిస్ట్ శ్రీనుకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో అపూర్వ గౌరవం దక్కింది. అర్ట్స్ అండ్ సోషల్ సర్వీస్ విభాగంలో అర్ట్ శ్రీను చేసిన విశేష సేవలను గుర్తించిన అర్ట్స్ అండ్ సోషల్ సర్వీస్ సంస్థ డైరెక్టర్ వరప్రసాదరావుతో పాటు సంస్థ సభ్యులు అర్ట్ శ్రీనుకు గోల్డ్ మెడల్‌తో పాటు గౌరవ డాక్టరేట్ మెమొంటోతో ఘనంగా సత్కరించారు. తనకు స్వతహాగా అబ్బిన చిత్రలేఖనంను అర్ట్ శ్రీను వేలాది మంది చిన్నారులకు అ విద్యను నేర్పించడమేగాకుండా రాష్ట్రంలో, దేశంలో ఎక్కడ చిత్రలేఖనం పోటీలు జరిగినా విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎనలేని కృషి చేస్తుండడాన్ని సంస్థ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఇదియేగాక సోషల్ సర్వీస్‌లో అర్ట్ శ్రీను అందరికంటే ఒక అడుగు ముందే ఉండడం అయన సేవానిరతికి నిదర్శనమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా అర్ట్ శ్రీను మాట్లాడుతూ అపదలో ఉన్న వారిని అదుకోవడంలో తనకు వెన్నుదన్నుగా ఉంటున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలి

**ఆలూరు,మార్చి 10,ప్రభాతవార్త:** నెలల తరబడి పెండింగ్‌లో ఉనన్న ఉపాధి కార్మీకుల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆలూరు గ్రామ సచివాలయం వద్ద ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హనుమంతు,మండల నాయకులు నాగరాజ్, వీరేష్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు గ్రామంలో వ్యవసాయ పనులు పూర్తియిన తరువాత గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పని తప్ప మరో పనిలేదని, పనులు లేక కొంత మంది దూరప్రాంతాలకు వలస వెళుతున్నారని అయితే కొన్ని కుటుంబాలు వలస వెళ్ళలేక గ్రామంలోనే ఉంటు ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం ఉపాధి పనులకు వెళ్ళండి అని పనులు పెడుతున్నామని చెబుతు వారికి పది వారాలైన బిల్లులు ఇవ్వడంలేదని వారు తెలిపారు. పని చేసిన కూలీలకు వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి వేతనాలు చెల్లించాలని, అలాగే పనులు జరిగే ప్రాంతంలో కనీస మౌళిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి ప్రతాన్ని పంచాయితీ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,ఈరన్న,నరసింహ్మా, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణి

**నందవరం, మార్చి 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరం కస్తూరిబా గాంధీ పాఠశాల పదవతరగతతి విద్యార్థినీలకు రాణి అహల్యాబాయి హోల్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్‌లు పంపిణి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ-2 రఘునాథ్ హాజరయ్యారు. ఈసందర ్భంగా విద్యార్థినిలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాణి అహల్యాబాయి ఉత్తర భారతదేశంలో కాశీ మధుర తదితర దేవాలయాలను పునరుద్దరించారని రాణి రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయి లాంటి మాతృమూర్తులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలన్నారు. మన భారతదేశంలోని ప్రజలందరిని భారతమాత ముద్దుబిడ్డలు అని దేశంలో స్త్రీలకు సముచితస్థానం ఉందన్నారు. విద్యార్థులు పరీక్షలను దృష్టిలో వుంచుకొని మంచిగా చదువుకోవాలని పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజా, సంస్థ సభ్యులు వీరేష్, శ్రీహరి, గజేంద్ర, కనకవీడు రవి, సూరి, దామోదర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా వాల్మీకి మహార్షి విగ్రహా మహోత్సవం

**ఆస్పరి,మార్చి 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో రామాయణం సృష్టికర్త ఆధికవి శ్రీ వాల్మీకి మహార్షి నూతన విగ్రహా ప్రతిష్ట మహోత్సవాన్ని సోమవారం గ్రామ పెద్దలు వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా హోమాలు, అభిషేకాలు, యంత్ర ప్రతిష్ట, విగ్రహా ప్రతిష్ట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూర్ణాహుతి,కుష్మాండబలి, మహా మంగళహారతి చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. పురోహితులు మల్లికార్జుస్వామిని దుశ్శాలుతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకర నాగమ్మ, ఎం.పి.పి.సుంకర ఉమాదేవి దంపతులు, గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకానికి ధరఖాస్తు చేసుకోండి

**వెల్దుర్తి,మార్చి10,ప్రభాతవార్త :** ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం-2025కు నిరుద్యోగ యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవాలని డోన్ సహాయ కార్మిక అధికారి నీలిమసంధ్య అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో టాప్ 500 కంపెనీలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడానికి భారతదేశ ప్రభుత్వం ప్రారంభించినటువంటి కార్యక్రమం అన్నారు.దీనికి ప్రధాన అర్హతలు భారతీయులై ఉండాలన్నారు.అప్లికేషన్ చేసే సమయానికి సర్టిఫికెట్ ప్రకారం వయస్సు 21 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదన్నారు.ఫుల్‌టైం ఉద్యోగిగా ఎక్కడ ఉండకూడదన్నారు.ఆన్‌లైన్ లేదా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ చేస్తున్న వారు అర్హులు అన్నారు.ఎస్ఎస్‌సి,పాలిటెక్నిక్,ఐటిఐ,బిఏ,బిఎస్‌సి,బిఫాం,బిబిఏ వంటి ఏదైనా డిగ్రీ ఉండాలన్నారు.అర్హత సాధించిన వారికి జాయినింగ్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.6వేలు నేరుగా ఆధార్‌కార్డు లింక్ అయిన బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు.ఇంటర్న్‌షిప్ ప్రారంభమైన తర్వాత ప్రతి నెల ఏ కంపెనీలో జాయిన్ అవుతారో ఆ కంపెనీ ద్వారా 500 రుపాయలు నగదు బ్యాంక్ ఖాతాలో జమఅవుతాయన్నారు.మిగతా నగదు రూ.4,500 కేంద్ర ప్రభుత్వం ద్వారా జమ అవుతాయన్నారు.మొత్తం ఒక నెలకు రూ.5వేలు నగదు ఇంటర్న్‌షిప్ చేస్తున్న వారి ఖాతాలో జమ అవుతాయన్నారు.వారికి కేంద్రప్రభుత్వం ద్వార జీవనజ్యోతి భీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన రెండు పాలసీలు సెలెక్ట్ అయిన వారి పేరు మీద ప్రభుత్వం మొదలుపెడుతుందన్నారు.ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత కంపెనీ వారు ఇచ్చే సర్టిఫికెట్టుతో కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేసినట్లయితే తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత వచ్చే రసీద్‌ను డోన్ సహాయ కార్మిక అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు.ఈనెల 12న ధరఖాస్తుకు చివరితేదిగా ఉందన్నారు.

# నకిలీ ఇళ్ళ పట్టాలను రద్దు చేసి అర్హులకు ఇవ్వాలి

**నందికొట్కూరు,మార్చి 10,ప్రభాతవార్త:** పట్టణంలోని బి.ఆర్.ఆర్.నగర్‌లోని 589,590,595 సర్వేలో కొంత మంది రిటైర్డ్ తహసిల్దార్ల నకిలీ సంతకాలతో పట్టాలు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అలాంటి వాటిని గుర్తించి వెంటనే రద్దు చేసి అర్హులకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ఎంసిపిఐ(యు)జిల్లా కన్వీనర్ పి.లాజరస్, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.మర్రిస్వామి డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. దీనిపై అనేక సార్లు పాలకులకు, అధికారుల దృష్టికి తీసుకోపోయిన పట్టించుకోలేదని ఇప్పటికైన రెవెన్యూ అధికారులు స్పంధించి పూర్తిస్థాయిలో విచారణ చేసి నకిలీ ఇళ్ళపట్టాలను రద్దు చేయాలన్నారు.అలాగే పేదల అవసరాలను ఆసరగా చేసుకొని అధిక వడ్డీలకు ఇచ్చి పట్టి పీడిస్తున్న స్పందన, ఐ.ఐ.ఎఫ్ఎల్ ప్రైవేట్ పైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీరామతీర్థ పుటాలమ్మ బ్రహోత్సవలు

**ఆళ్లగడ్డ, మార్చి 10, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీరామతీర్థ లక్ష్మీనరసింహస్వామి మరియు పుటాలమ్మ దేవత బ్రహ్మోత్సవాలు నేటి నుండి కార్యనిర్వాహణాధికారి సాయి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం కానున్నాయి. ఈబ్రహో ్మత్సవాలు 11వ తేది మంగళవారం ధ్వజారోహన రాత్రికి ఉత్సవం 12వ తేది బుధవారం సూర్యప్రభ, చక్ర పెరుమాళ్ల ఉత్సవం రాత్రికి చంద్రప్రభ. 13వ తేది గురువారం దీక్షా హోమం వాస్తు హోమం రాత్రికి శ్రీలక్ష్మీనర సింహస్వామి కళ్యాణం తదుపరి శేషవాహనం. 14వ తేది శుక్రవారం దీక్ష హోమం పూజా కార్యక్రమాలు రాత్రికి హనుమంతు వాహనం. 15వ తేది శనివారం దీక్ష హోమం పూర్ణాహుతి, రాత్రి గరుడోత్సవం. 16వ తేది ఆదివారం వసంతహోమం, రాత్రి శ్రీవారి పాన్పుపు సేవా కార్యక్రమాలు జరగనున్నాయి. ఈకార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఈఓ కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

**నందికొట్కూరు,మార్చి 10,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, సి.డి.పి.ఓ.కోటేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తు, బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, న్యాయ చట్టాలను గురించి వివరించారు. విద్యార్థినీలు మంచిగా చదవుకొని సమాజంలో తమకంటు ఒక ప్రత్యేకతను సాధించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.అమరావతి, డా.తలాత్ పర్వీన్, డా.పరిమళాదేవి, మహిళా దినోత్సవం సంధర్భంగా నిర్వహించిన సంధర్భంగా బహుమతులు అందజేశారు.

# యువతను మోసగించిన కూటమి ప్రభుత్వం

**మంత్రాలయం,మార్చి 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న యువతను,విధ్యార్థులను కూటమి ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని వైసిపి జిల్లాఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల12వ తారీఖున వైసిపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువతపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు,విధ్యార్థులకు అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కారన్నారు.తీరా అధికారంలోకి వచ్చిన తరువాత యువతను,విధ్యార్థులను పట్టించుకోవడం మానేశాడన్నారు.సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమయ్యిందన్నారు. తల్లికి వదనం,నిరుద్యోగబృతికి బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదన్నారు.బుధవారం జరగబోయే యువతపోరు కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువత,విధ్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,నరవ రాజశేఖర్‌రెడ్డి,దయ్యాల మెహబూబ్, లక్ష్మణ్ణ,గురు,నరసింహ ఆచారి,బందేనవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాందీపని విద్యాలయ వార్షికోత్సవం

**ఆదోని అర్బన్,మార్చి 10,ప్రభాతవార్త :**



పట్టణంలోని సాందీపని విద్యాలయంలో 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా వన్‌టౌన్ సిఐ శ్రీరామ్,రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిద్దప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జోష్ణ,ప్రిన్సిపల్ లక్ష్మినారాయణలు మాట్లాడుతూ సందీపని విద్యాలయంలో దాదాపు గత 20ఏళ్ల నుండి విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారు. మా పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు చాలామంది ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో, అహ్లాదకరంగా ఉల్లాసంగా ఉండేందుకు ఆటలు,పాటలు కూడా అంతే ముఖ్యమన్నారు. అనంతరం ముఖ్యఅతిథులు సిఐ శ్రీరామ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సిద్దప్పలు మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో విద్యార్థులకు క్రమ పద్ధతిలో విద్యను అందిస్తూ మన సంస్కృతిని వారికి తెలియజేసేలా విద్యను అందించడంలో సందీపని స్కూల్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ చూపుతూ వారు ఎటువంటి చెడుదారులు పట్టకుండ చూసే బాధ్యత తప్పకుండ తల్లిదండ్రులపై ఉందని సిఐ శ్రీరామ్ తెలిపారు. తదనంతరం ముఖ్యఅతిథులను కరస్పాండెంట్ జోష్ణ ఆద్వర్యంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. 20వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా విద్యార్థులు పద్యాలు,స్కిట్టులు,డ్యాన్సులు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అతిథులు,తల్లిదండ్రులను ఆనందింపచేసేలా వారు ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఈరన్న,షహనాస్,నస్రిన్, సునంద,జోహార్,శిరీష,శృతి,మూవీనా,ఉష,రియాన్స్,డాన్స్ మాస్టర్లు రఘు,చక్రి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఎ పి ఎఫ్ ఆర్ రిజిస్టర్ చేసుకోవాలి

**ఆళ్లగడ్డ, మార్చి 10, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలంలో పొలం వున్న ప్రతి రైతు ఎ పి ఎఫ్ ఆర్ రిజిస్టర్ చేయించుకోవాలని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిశోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎపిఎఫ్ఆర్ అనగా ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ అన్నారు. ప్రతి రైతును ఎపిఎఫ్ఆర్ పోర్టల్‌లో రిజిష్టర్ చేయడం జరుగుతుందని తద్వారా ప్రతి రైతుకు విశిష్ట సంఖ్య ఇవ్వబడుతుందని ఈ సంఖ్య ద్వారానే ప్రభుత్వం అంజేయు అన్ని సబ్సిడీలు, పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి పొలం వున్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలకు పాస్ బుక్కు, అధార్ కార్డు, రిజిస్ట్రార్ మొబైల్‌లను తీసుకొని వెళ్లి ఎ పి ఎఫ్ ఆర్ రిజిష్టర్ చేయించుకోవాలని ఆయన కోరారు.

# దగ్ధమైన గుడిసెను పరిశీలించిన తహశీల్దార్

**పాములపాడు (రూరల్), మార్చి 10, ప్రభాతవార్త:** పాములపాడు మండల జూటూరు గ్రామ మజార గ్రామంలో కోల్స్ ఆనందపురం గ్రామానికి చెందిన ఎస్ ఆవర్ణ ఆదివారం ఉదయం కొట్టం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కొట్టం పూర్తిగా కాలిపోయిన గుడిసెను తహశీల్దార్ సుభద్రమ్మ సోమవారం పరిశీలించారు. బాధితుడు ఆవర్ణ తమ గుడిసె పూర్తిగా కాలిపోయి నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ కోల్స్ ఆనందపురం గ్రామానికి చేరుకొని అగ్నిప్రమాదం జరిగిన గుడిసెను పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ ఖాజా, విఆర్వో సామేలు, గ్రామ నాయకులు ఉపేంద్రలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించం

**–జనసేన పార్టీ అవిర్భావ సభను విజయవంతం చేయండి**

**కరూ ్నలు విద్య, మార్చి 10, ప్రభాతవార్త:** వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సహించబోమని జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ చింతాసురేష్ బాబు హెచ్చరించారు. వైసీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వెళ్లలేని మీరు కూడ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌స్థాయి గురించి మాట్లాడడం సరికాదని అసెంబ్లీ వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడాలని లేదంటే రాజీనామాచేసి ఇంట్లో కూర్చోవాలన్నారు. ఈనెల 14న జనసేన పార్టీ 12వ అవిర్భావదినోత్సవం సందర ్భంగా కర్నూలు నగర బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అవిర్భావ సభ పిఠాపురంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నామని ఇప్పటికే ఉమ్మడి కర్నూలు జిల్లలోని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు సన్నాహక సమావేశాలు నిర్వహించామన్నారు. సమావేశాల్లో 14 నియోజకవర్గాల సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు విధి విధానాలు తెలియజేసి పెద్దఎత్తున తరలివచ్చి దేశం మొత్తం పీఠాపురం వైపు చూసేవిధంగా ప్రతిజనసైనికుడు సభకు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, పిబివి సుబ్బయ్య, వై బజారి, షబ్బిర్, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి ఘటనలో విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్‌లపై బురద జల్లితే సహించేది లేదు

**– విశ్వహిందూ పరిషత్ నాయకులు**

**కరూ ్నలు విద్య, మార్చి 10, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో మార్చి 4న జరిగిన వీరభద్రస్వామి ఆలయ పార్వేట ఉత్సవం సందర్బంగా భక్తులు ఊరేగింపు చేస్తుండగా అన్యమతస్థులు హిందూవులపై దాడిచేశారని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. ఈసందర ్భంగా విహెచ్‌పి రాష్ట్ర అదేశాల మేరకు నగరంలో హిందూ చైతన్యవేదిక, హిందూ బంధువులు ధర్నా నిర్వహించి కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ దాడిని పోలీసులు అదుపుచేయడంలో విఫలమవడమే కాక పక్షపాత దోరణితో హిందూవులపైనే లాఠీచార్జీ చేసి వారిని తీవ్రంగా గాయపరిచారని పేర్కొన్నారు. అనుమతులున్న ఉత్సవానికి అటంకాలు కలుగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులదే అన్నారు. విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ హిందూవులపైన వారి ఉత్సవాలపైన అన్యమతస్థులు దాడులు చేయడం రాష్ట్రంలో ఇది లొలిసారి కాదని గత సెప్టెంబర్‌లో చిత్తూరు జిల్లాలో దాడులు చేశారని విమర్శించారు. విహెచ్‌పి రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ రాయచోటిలో అర్బన్ ఎస్ఐ జె నరసింహారెడ్డి హిందూవులను రెచ్చగొట్టేవిధంగా ఆయన ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో లలితాపీఠం సుబ్బిస్వామి, వెల్దుర్తి అంజనేయస్వామి, విహెచ్‌పి రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాష్, కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, విభాగ్ కన్వీనర్ నీలి నరసింహ, జజరంగ్ దళ్ రాష్ట్ర గోరక్షా కన్వీనర్ రాజేష్, కోశాధికారి సందడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిటి నాయుడుకి రెండోసారి ఎమ్మెల్సీ ఇవ్వడం పట్ల హర్షం

**పెద్దకడుబూరు,మార్చి 10,ప్రభాతవార్త**



పార్టీని నమ్ముకుని అహర్నిషలు కష్టపడి పనిచేసిన బోయ సామాజిక వర్గానికి చెందిన బిటి నాయుడుకు మరోసారి సిఎం చంద్రబాబునాయుడు,యువనేత నారా లోకేష్‌లు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడంపై టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు బొగ్గుల ఏసేపు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పెద్దకడుబూరులో విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా బిటి నాయుడును రెండోసారి ఎంపిక చేయడం తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని వెనుకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఎమ్మెల్సీల కోసం పార్టీలో ఎంతోమంది పోటీ పడుతున్నా జిల్లాలో మారుమూల గ్రామమైన జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన సామాన్య వ్యక్తికి ఎమ్మెల్సీగా రెండోసారి నియమించడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిటి నాయుడు భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆయన కోరారు.

# యువతపోరుకు తరలిరండి..

**– మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపు**

**ఆదోనిలీగల్, మార్చి10, ప్రభాతవార్త;**



విద్యార్థులు, నిరుద్యోగులకు అండగా నిలుస్తూ ఈనెల 12వ తేదీన కర్నూలు జిల్లాలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్‌కేడీ కాలనీలోని వైఎస్సార్సీపీ కార్యాలయంవద్ద యువత పోరు కార్యక్రమ ఆల్‌పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, వైఎసార్సీపీ గౌరవాధ్యక్షులు చందకక్రాంత్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ఆధ్వర్యంలో విడుదల చేవారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అండగా వైఎస్సార్సీపీ నిలుస్తోందన్నారు. ఈనెల 12వ తేదీన జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి యువత పోరు ర్యాలీ ప్రారంభమై కలెక్టరేట్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగయువత పెద్ద ఎత్తున తరలిచ్చి యువతపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం, రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. విద్యార్థుల భవిష్య్ కోసం తక్షణమే కూటమి ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నిదులను విడుదల చేయాలన్నారు. నిరుద్యోగభృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేకపోయాడన్నారు. కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు బాలాజీ, రామలింగేశ్వరయాదవ్, నాయకులు ఆర్టీసీ రహమాన్, యువజన సంఘం అఅయక్షులు నల్లారెడ్డి, సన్నీ, ప్రచార అధ్యక్ష కార్యదర్శులు పణిగల నారాయణ, బాలు, కార్యకర్తలు రామకృష్ణ, బి.రెడ్డి, చిన్నవీరప్ప, నాగరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఐగాట్ కర్మయోగి యాప్ ద్వారా.. ఉద్యోగులు నైపుణ్యాన్ని పెంపొందించుకోండి

**- పి4సర్వే ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలి : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి** ఐగాట్ కర్మయోగి యాప్ ద్వారా ఉద్యోగులు వారి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లాకలెక్టరు జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ఐగాట్ కర్మయోగి యాప్, పి4 సర్వేలపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఐగాట్(ఇంటిగ్రేటెడ్ గవర్నమెంట్ ఆన్‌లైన్ ట్రైనింగ్) కర్మయోగి యాప్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటకూ నైపుణ్య మెలకువలను తెలుసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. ఈ ఆన్‌లైన్ కోర్సులో సుమారు 1865 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, నాలుగవ తరగతి స్థాయి నుంచి జిల్లా ఉన్నత అధికారి వరకు అందరు శిక్షణలో పాల్గొని నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. యాప్‌లో ఉంచిన మూడు కోర్సుల వీడియోలను క్షుణ్ణంగా విని ఆన్సర్ చేయాలన్నారు. కోర్సు పూర్తిచేసిన తర్వాత సర్టిఫికెట్లు పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. అధికశాతం మార్కులు సాధించిన వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయన్నారు. ఈ కోర్సులు దృశ్య మాధ్యమం, వినడం, చూడటం ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఫాస్ట్‌ఫార్వర్డ్ చేసినట్లయితే ప్రశ్నలు రావడం జరుగవన్నారు. ఉద్యోగుల సిఎఫ్‌ఎంఎస్ ఐడి మొబైల్ నెంబర్ల ద్వారా లాగిన్ కావాలన్నారు. ఐగాట్ కర్మయోగి యాప్ మొబైల్‌లోని పేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేయాలన్నారు. సిబ్బంది సదరు కోర్సుల్లో పాల్గొని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మొబైల్ యాప్‌లో నమోదువిధానంపై పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.

పి4సర్వే ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించండి:పి4సర్వేను క్యూఆర్ కోడ్ స్కాన్, లింక్ ద్వారా లాగిన్ అయి ఉత్పన్నమయ్యే 11ప్రశ్నలకు సమాధాలు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టరు తెలిపారు. అందులోని పథకాలకు, దాతలకు, స్వీయకర్తలకు ఎలాంటిపేర్ల పెట్టాలన్న అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు. అదేవిధంగా ఏరంగానికి సంబంధించి అయినా ప్రజలు కొత్తగా ఏవైనా సలహా, సూచనలు ఇచ్చే అవకాశము ఉందని కలెక్టరు తెలిపారు. సదరు సర్వేను ఈనెల 25లోగా పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉగాదినాటికి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు చేతలుమీదుగా పి4సర్వేను ప్రారంభించే అవకాశముంటుందని కలెక్టరు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయిటు కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, సెప్షల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది ఏర్పట్లను పూర్తి చేయండి:ఈఓ శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి10, ప్రభాతవార్త** శ్రీగిరిక్షేత్రంలో మార్చి 27 తేది నుండి 31వ తేది వరకు జరుగనున్న ఉగాది మహోత్సవాల ఏర్పాట్లను పూర్తి చేయాలని ఈఓ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా సోమవారంనాడు కార్యలయ సమావేశ భవనములో కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో దేవస్థానం డిఈఓ ఆర్.రమణమ్మ, అన్ని విబాగాల అధిపతులు, పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఈఓ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్ర లోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యాలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్ని పూర్తి చేయాల్సిందిగా సంబందిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా క్షేత్రానికి విచ్చేసే భక్తులందరితో మర్యాదగా మెలగాలని, ప్రతీ భక్తుడిని ఒక అతిధిగా బావించాలని సూచించారు. శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు దాదాపు 12లక్షల లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉండే విదంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రసాదాల తయారి విభాగాన్ని ఆదేశించారు. అదే విధంగా కాలిబాటన వచ్చే భక్తులకు తగినన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఏర్పాటు చేసినట్లుగానే కైలాసద్వారం వద్ద అదనపు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. సమాచార కేంద్రాలలో కన్నడ ప్రాంతాల స్వచ్చందసేవకులను ఏర్పాటు చేసుకోని వారి సహకారంతో భక్తులకు తగు సమాచారాన్ని అందజేయాన్నారు. కాలినడకన అటవిమార్గంలో వచ్చే భక్తులకు ముఖ్యంగా మంచినీటిని అందించడంలో ప్రత్యేక శ్రద్ద కనబరచాలని అన్నారు. అదే విధంగా తాత్కలిక వసతి, మంచినీటి సరఫరా, స్వచ్చంద సేవకుల సహకారం, దాతల సహకారం, విధ్యుద్దీకరణ, వైద్యఆరోగ్య సేవలు, పారిశుధ్యం, సూచికబోర్డులు, పుష్పాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచార కేంద్రాల ఏర్పాట్లు అన్ని కార్యక్రమాలను సజావుగా పూర్తిచేయాలని అన్నారు. ఉగాది మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సంయుక్తంగా సహకరించాలని చెప్పారు.

# మండలి ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

**-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి**



**కర్నూలు హాస్పిటల్, మార్చి 10, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల కోటాలో ఏర్పడిన శాసన మండలి స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీచేసేందుకు బీసీ, ఎస్సీ సామాజిక వర్గాల వారికి అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు బేత కృష్ణుడు, కుంపటి కృష్ణ, వాల్మీకి సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు కర్నూలు జిల్లా నుండి బిటి నాయుడుకు అవకాశం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయ అవరణలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిల పక్షపాతి అని చంద్రబాబు రుజువు చేశారన్నారు. బిటి నాయుడు తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన విద్యావంతులని అటువంటి వారిని గుర్తించి రెండవసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటికి దింపిన పార్టీ అధినేత బిసిల పట్ల, ముఖ్యంగా వాల్మీకుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీకి చెందిన నాయకులు తిరుపాల్‌బాబు, నాగరాజు యాదవ్, ధరూర్ జేమ్స్, హనుమంతరావు చౌదరి, యస్ షేక్షావలి, జి శ్రీదర్, యం దేవరాజ్, యస్ కె అహమ్మద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**– నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**



**కర్నూలు మున్సిపల్, మార్చి 10, ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 13 ఆర్జీలు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్జీదారులకు కమిషనర్ హామి ఇచ్చారు. పరిష్కారవేదికలో వచ్చిన ఆర్జీల్లో కొన్ని గౌలిగేరి నందు తాగునీటి పైపులైన్ లీకేజి కారణంగా నీరు వృధాగా పోతున్నాయని తద్వారా తమకు నీరు సక్రమంగా రావడం లేదని స్థానికులు డి నారయ్య ఫిర్యాదు చేశారు. బాబా బృందావన్ నగర్ నందు తాగునీటి సరఫరా సక్రమంగా లేక ఇబ్బందికరంగా ఉందని స్థానికులు యస్ వి సుబ్బయ్య విన్నవించారు. స్టాంటన్‌పురం నందు బైరెడ్డి ఫంక్షన్‌హాల్ పక్కన ప్రధాన రహదారి నుండి మ్యాప్లీహోం వరకు సిసి రహదారి నిర్మించాలని స్థానికులు డి విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యాధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, సిటి ప్లానర్ ప్రదిప్‌కుమార్, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఢీ కొన్న బస్సు.. ఒకరి మృతి.. మరొకరికి గాయాలు





**వెల్దుర్తి, మార్చి10, ప్రభాతవార్త** వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్44వ జాతీయ రహదారిలో లిమ్రాస్ గ్రానెట్స్ ఎదురుగా డోన్ వైపుకు వస్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఆర్‌టిసి బస్సు వేగంగా ఢీకొట్టిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కర్నూలు మండలం పసుపల గ్రామానికి చెందిన యశ్వంత్, సంజీవలు ట్రాక్టర్‌పై వెల్దుర్తి వైపుకు పని నిమిత్తం వస్తున్నారు. అయితే వెల్దుర్తి తిక్కనరసింహా స్వామి ఆలయం రాక ముందు బ్రిడ్జి సమీపంలో ఆర్‌టిసి బస్సు వెనుక నుంచి ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టడంతో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొని ట్రాక్టర్ బోల్తా పడింది. అందులో ఉన్న యశ్వంత్, సంజీవలు ఎగిరి పడ్డారు. యశ్వంత్(23)కు తీవ్ర రక్తగాయాలు కాగా, సంజీవకు స్వల్పగాయాలు అయ్యాయి. అయితే 108 అంబులెన్స్‌లో వీరిని వెల్దుర్తి సిహెచ్‌సికి తలించారు. వైద్యులు వైద్యసేవలు అందించే తరుణంలో వైద్యపరీక్షలు చేసి యశ్వంత్ మరణించినట్లు తెలిపారు. సంజీవ చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# పిజిఆర్‌యస్ దరఖాస్తులను ప్రాదాన్యతతో పరిస్కరించండి

**: పిజిఆర్‌యస్‌కు 222 దరఖాస్తులు**



**నంద్యాల, మార్చి 10, ప్రబాతవార్తప్రతినిధి** ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరకాస్తులకు ప్రాదాన్యతనిచ్చి నిర్ణిత కాల వ్యవదిలోపు పరిస్కరించేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలులో జిల్లా నలుమూలనుండి వచ్చిన ప్రజలనుఎండి పిర్యాదులను స్వీకరించారు జిల్లా కలెక్టరుతో పాటు జేపసి విష్ణుచరణ్, డిఅర్ రామునాయక్ డిప్యుటి కలెక్టరుప్ల పాల్గోన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యదిక ప్రాదాన్యతనిస్తున్న పిజిఅర్‌యస్ దరఖాస్తులనై ప్రత్యేకదృష్టి సారించి నాణ్యతతో పరిస్కరించాలని అదికారులను అదేశంచారు. స్వీకరించిన పిర్యాదులన్నిపంటిని డాక్యుమెంట్లతో సహా పిజిఅర్‌యస్ పోర్టకు అప్లోడ్ చేయాలన్నారు. సియం కార్యాలయం నుండి వచ్చిన అనాలసిస్ రిపోర్టును క్షుణఫంగా అద్యయనం చేసి గ్యాప్‌ను సరి చేసేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. సమస్యలను సరైన రీతిలో పరిష్కరించకుండా పిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో ముగించరాదని కలెక్టరు స్పష్టము చేశారు. క్షేత్ర స్థాయిలో విచారించిపరిష్కరించిన ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు పిర్యాదుదారులను సంతృప్తి చెందేలా ఎండార్స్ ఇవ్వాలని కలెక్టరు అదేశించారు.

**పిజిఅర్‌యస్‌లో వచ్చిన సమస్యలు,,**

నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటరులో ఉన్న న్యూమెన్టో షూమార్ట్‌లో యంఅర్‌పి ధరల కంటే షూస్‌ను అదిక దరలకు వినియోగదారులకు విక్రయించడమే కాకుండా దురుసుగా ప్రవర్థిస్తున్నారని సంబందిత దుఖానదారులపై చర్యలు తీసుకోవాలని పట్టన నివాసి మధుశేఖరు జిల్లా కలెక్టరు దరఖాస్తును సమర్పించారు. డోన్ మండలంల ఉడుములపాడుగ్రామ వాస్తవ్యుడు లక్ష్మమయ్య తనకు గ్రామ పొలిమేరలో సర్వే నెంబరు 176-2లో 1.50 సెంట్లు పొలం ఉందని మా పూర్వికుల నుండి సాగు చేసుకుంటున్నామని ప్రస్తుతం సంబందిత పొలంను మిగులు భూమిగా అన్‌లైన్‌లో చూపిస్తుందని తనకు న్యాయం చేయాలని కలెక్టరుకు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రయమంలో 220 మంది అర్జీదారులు లతమ సమస్యలను పరిస్కరించాలని జిల్లా కలెక్టరుకు దరఖాస్తులు పెట్టుకున్నారు.

# శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి10, ప్రబాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చకస్వాములు, వేద, అగమ పండింతులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన బీటీ నాయుడు



**కర్నూలు హాస్పిటల్, మార్చి 10, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ తరుపున సోమవారం ఎమ్మెల్సీలుగా బీటీ నాయుడు, కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్‌లు అసెంబ్లీ అవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేసి నామినేషన్‌దాఖలు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు నారా లోకేష్, అచ్చెం నాయుడు, కందుల దుర్గేష్, పల్లా శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, ఇతర ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు.

# మహిళల హక్కులే మానవ హక్కులు

**: రక్తదానం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు**



**కర్నూలు హాస్పిటల్, మార్చి 10, ప్రభాతవార్త:** మహిలల హక్కులే మానవ హక్కులని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళ లకు ఆదర్శనీయులని నంది విజయ లక్ష్మి అన్నారు. నగరంలోని బి క్యాంపు నందలి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఐక్యవేదిక ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐ శేషయ్య మౌర్యహాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని డా.కంచర్ల హరి ప్రసాద్ ప్రారంభించారు. మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరీ, రాష్ట్ర అధ్యక్షులు నంది విజయలక్ష్మి, సిఐ శేషయ్య, మౌర్యహాస్పిటల్ డా.కంచర్ల హరిప్రసాద్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా సిఐ శేషయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ మహిళా ఐక్యవేదిక పోరాటాలు చేస్తునే సామాజిక సేవ చేయడం మంచి పరిణామని ప్రజా సంఘాలు అందరు కూడ మహిళా ఐక్యవేదికను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నంది విజయలక్ష్మి మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన ముఖ్యంగా మహిళల విద్యాభివృద్దికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్నం రాజేశ్వరీ, పట్నం కాన్షిరామ్, ఖదీరుల్లా, పగడాల ఆనంద్ బాబు, భరత్‌కుమార్ ఆచారి, కళ్యాణి, ఎరుకలి రాజు, కటికే బాను, తాటికొండ సుంకమ్మ, సరస్వతీ తదితరులు రక్తదానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మహిళా ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

# వేణుగోపాలన్ అలంకారంలో శ్రీజ్వాల నరసింహస్వామి విహారం

**– ప్రహ్లాద వరదునికి మోహిని అలంకారం**



**ఆళ్లగడ్డ, మార్చి 10, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు సోమవారం శ్రీజ్వాలా నరసింహస్వామి శ్రీవేణుగోపాలన్ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి సమక్షంలో అహోబిలం జనరల్ మేనేజర్ మురళీదరన్ జాబితా సలహ సభ్యులు వైకుంఠం మణియార్, అడ్మినిస్ట్రేషన్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో వైభవపేతంగా జరుగుతున్నాయి. ఉదయం శ్రీజ్వాలా నరసింహస్వామిని వేణుగోపాలన్ అలంకారంతో పాటు శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి పల్లకీలో కొలువుతీర్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు అర్చకులు వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీజ్వాలా నరసింహస్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. పూజల అనంతరం పొన్నచెట్టు వాహనంపై స్వామివారిని కూర్చొపెట్టి ఆలయ మాడ వీధుల గుండా గ్రామోతస్వం నిర వ్హించారు. దిగువ అహోబిలంలో.... దిగువ అహోబిలంలో బ్రహ్మోతస్వాల్లో భాగంగా 6వ రోజు అయిన సోమవారం ఉత్సవ మూర్తి శ్రీప్రహ్లాద వరదస్వామిని తమిళనాడులో శ్రీవల్లిపుత్తూరు క్షేత్రంలో అమ్మవారికి సమర్పించిన గజమాల చిలకలతో మోహిని అలంకారంలో చూడముచ్చటగా అలంకరించారు. ఆలయ ప్రధానఅర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో వేకువజామునే అర్చక బృందంతో కలిసి ఉత్సవమూర్తులైన శ్రీప్రహ్లాద వరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మోహిని అలంకారంలో ఉన్న ప్రహ్లాదవరదస్వామికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మఠం వద్దకు చేరుకున్నారు. మఠం వద్ద 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీశఠగోప రంగనాధ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఉత్సవ మూర్తులకు మహామంగళహారతి సమర్పించి పూజలు నిర్వహంచారు. మఠం నుండి మోహిని అలంకారంలో ఉన్న స్వామివారిని నవ నారాసింహుల్లో ఒకరైన చక్రవట నరసింహస్వామి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తలకు ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు అభిషేకం నిర్వహించారు. రాత్రి శరభ వాహనంపై శ్రీప్రహ్లాదవరదస్వామిని కొలువుదీర్చి మాడ వీధుల గుండా గ్రామోతస్వం నిర్వహించారు.





# రెండోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**ఆదోని మార్చి 10 ప్రభాతవార్త.** ఎమ్మెల్యే కోటాలో రెండోసారి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. బిటి నాయుడు తో కలిసి ఛాంబర్ లో మంత్రి నారా లోకేష్ ను టిడిపి లీగల్ సెల్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వీరేష్ కలిసి మంత్రి నారా లోకేష్ రెండోసారి ఎమ్మెల్సీ అభ్యర్థి బిటి నాయుడుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**తుగ్గలి, మార్చి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి వెంకటరాముడు(48) అనే రైతు అప్పుల బాధలు భరించలేక సోమవారం ఉదయం ఊరి చివరన ఉన్న వామిదొడ్డిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని భార్య ఎర్రబాటి లక్ష్మి తెలిపిన వివరాల మేరకు వెంకటరాముడు తనకున్న ఐదు ఎకరాల పొలంలో పంటల సాగు కోసం అందినచోటల్లా అప్పులు చేసి అవి అధికం కావడంతో ఎలా తీర్చాలన్న మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఆమె తెలిపారు. దాదాపు రూ.20 లక్షలు అప్పులు ఉన్నాయని, ఇటీవలే మారెళ్ళ సొసైటిలో రూ.10 లక్షల అప్పు ఉన్నట్లు సొసైటి వారు డబ్బులు చెల్లించాలని నోటీసు ఇచ్చారని ఆమె తెలిపారు. మృతునికి భార్య, ఒక కొడుకు, కూతరు ఉన్నారు.

# రాళ్ళ ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి



**పాములపాడు (రూరల్), మార్చి 10, ప్రభాతవార్త:** పాములపాడు నుంచి చెలిమిల్లకు వెళ్లే ప్రధాన రహదారి ఎద్దుల వంక వద్ద సోమవారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో రాళ్ళ ట్రాక్టర్ బోల్తాపడి ఎన్ జశ్వంత్ (15) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు రాళ్ళట్రాక్టర్‌పై జశ్వంత్ మరో యువకుడు సంగీతరాజు టాక్టర్‌పై వెళ్తుండగా ఎద్దుల వంక వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో జశ్వంత్‌పై రాళ్లుపడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరో యువకుడు సంగీతరాజుకు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ప్రమాదం జరిగాక డ్రైవర్ శంకర్ పరార్ అయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. లింగాల గ్రామానికి చెందిన ఎన్ ఓబులేసుకు మృతిచెందిన జశ్వంత్‌కు ఒకరే కుమారుడు కావడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది.

# అభినందనలు తెలిపిన ఎన్‌ఎండి.ఫిరోజ్



**నంద్యాల, మార్చి 10, ప్రభాతవార్త ప్రతినిధి** శాసనమండలిలో పార్టీ, ప్రజల వాణిని వినిపించేందుకు, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు సమర్థవంతంగా పనిచేయాలని నూతనంగా ఎంఎల్‌ఏ కోటాలో ఎన్నికైన ఎంఎల్‌సిలను నంద్యాల జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్‌ఎండి.ఫిరోజ్ కోరారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిరోజ్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్‌సిలుగా ఎస్‌సి, బిసి, మహిళ విద్యావంతుల సమ్మేళనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాన్ని మనసూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. వెన్నెముకలాంటి బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు సముచితస్థానం కల్పించడంలో తెలుగుదేశం ఎప్పుడు ముందుంటుందని మరోసారి రుజువైందన్నారు. చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయాలతో అభివృద్ది కార్యక్రమాల్లో అందరిని భాగసామ్యం చేస్తున్నారన్నారు. అన్నివర్గాలను ప్రోత్సహిస్తూ విద్యావంతులు, యువతకు సముచిత అవకాశాలు కల్పించిందన్నారు. కాంగ్రెస్ దాష్టికాలను ఎదిరించిన ప్రతిభాభారతి కుమార్తె జస్టిస్‌పుల్లయ్య మనుమరాలు గ్రీష్మ పెద్దల సభలో సమర్థవంతంగా వాణి వినిపించాలని కోరుతూ గ్రీష్మకు అభినందనలు తెలియజేశారు. అలాగే పార్టీ పదవవి రాగానే నెల్లూరు జిల్లాలో అందరిని సమన్వయం చేసి రైతాంగ సమస్యలపై సమర్థవంతంగా పనిచేసిన బీదార వింద్రయాదవ్ పార్టీ ఇచ్చిన అవకాశంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు న్యాయవాదులతో మాట్లాడటమే కాకుండ పార్టీ అధినేతకు పార్టీ కార్యకర్తలకు అనుసంధానకర్తగా వ్యవహరించి నేడు ఎంఎల్‌సిగా అవకాశం దక్కించుకున్న బిటినాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు.